మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 16 ఏప్రిల్ 2024 పేజీలు 8



- ఐదు లోక్‌సభ స్థానాల్లో బిజెపి, బిఆర్‌యస్ కుమ్మక్కు
- కవిత బెయిల్ కోసం బిజెపితో కెసిఆర్ దోస్తానా
- ముదిరాజులకు బిసి-డి నుంచి ఎ గ్రూప్‌లోకి మార్చుతాం
- 14 స్థానాల్లో గెలుస్తే ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి
- నారాయణపేట బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి

# పంద్రాగష్టులోగా రైతు ఋణమాఫీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ ఉన్నందున రైతులకు ఋణమాఫీ ఆలస్యం జరిగిందని, వచ్చే పంద్రాగష్టులోగా రైతులకు రెండు లక్షల ఋణమాఫీ ఏకకాలంలో చేసి తీరుతాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో పది శాతం జనాభా ఉన్న ముదిరాజ్‌లను బిసి-డి గ్రూప్ నుండి బిసి-ఎ గ్రూప్‌లోకి చేరుస్తాను అని వాగ్దానం చేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన జనజాతర బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన ప్రసంగం చేశారు. స్థానిక శాసన సభ్యురాలు డా॥ చిట్టెం ఫర్నికా రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సియం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటిందని పేర్కొంటు ఈ అతి తక్కువ సమయంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కక్కటిగా నేరవేరుస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో తనను ఓడించేందుకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడం ద్వారా ప్రభుత్వాన్ని బదునాం చేసేందుకు ప్రతిపక్షాలు కుట్రపన్నాయని ఆయన ఆరోపించారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ళ, మల్కాజ్‌గిరి, భువనగిరి, మహబూబ్‌నగర్, జహిరబాద్ స్థానలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్‌యస్, బిజెపి ఒక్కటైయ్యాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సుపారి తీసుకొని ప్రధాని నరేంద్రమోడీ దగ్గర తెలంగాణను తాకట్టు పెట్టారు అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇప్పించేందుకోసమే కెసిఆర్ బిజెపి పంచన చేరారు అని ఆయన దుయ్యపట్టారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంటే తనను ఓడించడం కోసం ప్రతిపక్షాలు ఏకం కావడం సోషనీయం అన్నారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న కుల గణన ఎన్నికల తర్వాత ఖచ్చితంగా జరుగతుం దన్నారు. ప్రజలకు ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.





మిగతా 2లో

## మోడీ ప్రధాని అయిన తర్వాత
# దేశం ప్రశాంతం

**- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్**



**గద్వాల మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గట్టు మండల బిజెపి అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన భారతీయ జనతాపార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు మరియు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్. బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ బయట దేశాల ఉగ్రవాదులు మన దేశంపై అరాచకాలు సృష్టించేవారు కానీ మోడీ ప్రధాని అయిన తర్వాత దేశం ప్రశాంతంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికే దిక్సూచిగా మారారు. నన్ను గెలిపిస్తే మోడీ తో మాట్లాడి నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కావలసిన అభివృద్ధిని చేస్తానన్నారు. మన దేశంలోని మోడీ చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచమే నివ్వెర పోతుందన్నారు. కరోనా సమయంలో దేశ ప్రజలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇచ్చారన్నారు. కరోనా బారిన పడకుండా ప్రతి ఒక్కరికి టీకాలు వేయించి మోడీ దేశ పౌరులను కాపాడారన్నారు. ఎంపీ రాములు మాట్లాడుతూ లేనిపోని మాటలు చెప్పిన వారి మాటలు నమ్మొద్దని నరేంద్ర మోడీ మార్గదర్శకంలో మనం నడుస్తూ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ని గెలిపించుకుందా మన్నారు. నేను పార్లమెంట్లో మాట్లాడి అలంపూర్ జోగులాంబ దేవాలయానికి

మిగతా 2లో



# కాంగ్రెస్ వచ్చింది.. కష్టాలు తెచ్చింది



- మొద్దు నిద్రలోని కాంగ్రెస్‌ను మేలుకొల్పేందుకే జలదీక్ష
- పదేళ్లలో నీళ్లకోసం.. కరెంటు కోసం దీక్షలు చేయలే
- నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ వద్దు అనేలా ప్రజలు బాధ పడుతున్నారు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ వచ్చింది. కష్టాలు తెచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాట బస్టాండ్ లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేపట్టిన జలదీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్షం రోజులైతే తాగేందుకు నీళ్లు ఉండవు.. మా అక్క చెల్లెలకు కష్టాలు వస్తాయి.. ఈ మొద్దు నిద్ర పోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

మిగతా 2లో

## దేశం ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్ పథకం ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఇంకా చేయాల్సిన పనులు ఉన్నాయి భరత్ ప్రసాద్ ఎంపీ అయిన తర్వాత పూర్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగార్ ప్రభాకర్, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి, మండల అధ్యక్షుడు గూడూరు నాగప్ప, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసు,ఇమ్మానియేల్ మండలం గ్రామాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## కాంగ్రేస్ వచ్చింది.. కష్టాలు తెచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

జలదీక్ష చేపట్టారన్నారు. ఈ దీక్షకు మద్దతు పలికిన కుల సంఘాలు, వర్తక, వాణిజ్య, హమాలి, రైతు సంఘాలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సైతం నీటి కష్టాలు వచ్చాయని.. అప్పుడు నేనె నీళ్ల మంత్రిగా ఉన్నానని.. ఆ రోజు కర్ణాటకకు వెళ్లి.. అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి, మెప్పించి, ఒప్పించి నీళ్లు తెచ్చి ఈ ప్రాంత ప్రజల దాహార్తి తీర్చమన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని ధ్వజమెత్తారు. కర్ణాటకలో ప్రస్తుతం కాంగ్రేస్ ప్రభుత్వమే ఉంది కదా.. మాట్లాడి నీళ్లు తేవడానికి ఏమైందని ప్రశ్నించారు. నరాయణపూర్ డ్యామ్ ల్ 21 టీఎంసీల నీళ్లు ఉన్నాయి.. ఒక్క ఐదు టీఎంసీల నీటిని ఈ ప్రాంత ప్రజల పంటలు కాపాడటానికి, దాహార్తి తీర్చడానికి తీసుకురావడానికి కాంగ్రేస్ ప్రభుత్వానికి చేత కావడం లేదా అని మండిపడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడైనా.. ఎక్కడైనా.. నీళ్లకోసం, కరెంటుకోసం ఒక్క ఎమ్మెల్యే అయినా దీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రేస్ 100 రోజులో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు.. ఎమ్మెల్యే లు దీక్షలుబ చేస్తున్నారన్నారు. వద్దురో నాయనా ఈ కాంగ్రేస్ అనే పరిస్థితి కేవలం నాలుగు నెలల్లోనే ప్రజలు, రైతులు అంటున్నారన్నారు. మంచినీళ్లు లేవు, దవాఖానలో ముందులు లేవు, కేసీఆర్ కిట్లు లేవు.. అన్నీ కోతలే అన్నారు. మార్పు తెస్తాం అంటూ.. పాత కష్టాలు తెచ్చారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. ఆ నాడు మీ కృష్ణమోహన్ రెడీ కోరితే.. గట్టు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామని.. దాదాపు 50 శాతం పనులు పూర్తి అయ్యయ్యన్నారు. వెంటపడి ఆ ప్రాంత పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, అభిలాష్, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**చారకొండ మేజర్ న్యూస్:** సిరుసనగండ్ల గుట్ట సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కల్పించకుండా సజావుగా సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. గుట్టపైకి ఎక్కువ వాహనాలను పంపించొదని ఎస్ఐ రాజశేఖర్ కి సూచించారు. బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి ఆవాంచనియ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. అనుతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ రామశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్లకు శాలువలతో సత్కరించారు. భక్తులు సహకరించాలి. సీతారాముల బ్రహ్మోత్సవాలకు భక్తులు సహకరించాలని ఎస్ఐ రాజశేఖర్ కోరారు. బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి డీఎస్పి వెంటేశ్వర్లు అధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు, 18 మంది ఎస్ఐలు, 27 మంది ఏ ఎస్సైలు, హెడ్ కానిస్టేబులు, 70 కానిస్టేబులు, 20 మంది మహిళా కానిస్టేబుల్లు, 15 మంది హెూంగార్డులు, స్పెషల్ పార్టీ ఫోర్స్ మెత్తం 200 మంది బందోబస్తులో పాల్గొంటారని 18 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యాలు ఎండకట్టండి

## - మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అని ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండ గట్టాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ టీఆర్‌యస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం హన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నహాస సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. బిఆర్‌యస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఎకర పంట ఎండిపోలేదు అని తెలిపారు. వంద రోజుల పాలనలో కాంగ్రెస్ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. రైతుల గురుంచి ఈ ప్రభుత్వం అస్సలు పట్టించుకోలేదు. బిసి బంధు, దళిత బంధు ఊసే ఎత్తడం లేదు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాన్ని అమలు చేయడకుండా తులం బంగారం ఇస్తామని మాట తప్పారు. గతంలో టెండర్ అయిన పనులను ఇప్పుడు పెండింగ్‌లో పెట్టారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు. మంచి వ్యక్తిత్వం ఉన్న స్థానిక ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంటలు ఎండిపోవడం కాకుండా కరెంటు కోతలు మొదలైయ్యాయి. ఈ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా గద్వాల జల దీక్షకు వెళ్తున్న మాజీ మంత్రి హరీష్‌రావును హన్వాడ మండల టిఆర్‌యస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మేల్యేలు అంజయ్య, రాంమోహన్ రెడ్డి, ఎంపిపి బాలరాజు, జడ్‌పిటిసి విజయ నిర్మల, హన్వాడ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో వనపర్తి కవులకు ఘన సన్మానం



**వనపర్తి రాజీవ్ చౌక్ , మేజర్ న్యూస్ :** తెలంగాణ పద్య సారస్వతి పీఠం ఆధ్వర్యంలో హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో జరిగిన పద్య కవి సమ్మేళనంలో పాల్గొన్న వనపర్తి కవులకు నిర్వహకులు ఘన సన్మానం చేశారు. పద్యానికి పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశంతో ఏర్పాటైన తెలంగాణ పద్య సారస్వత పీఠం రాష్ట్ర అధ్యక్షులు అవుసల భాను ప్రకాశ్ ఆధ్వర్యంలో కేవలం పద్యకవులతో శతకవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఠం ఆహ్వానం మేరకు వనపర్తి పట్టణానికి చెందిన పద్య కవులు బస్వోజు సుధాకరాచారి ,నాయకంటి నరసింహ శర్మ, ఆకుల శివ రాజలింగం, చందాపురం బుచ్చయ్య, వీరాచారి, సువర్ణాదేవి, మల్లేశ్వర్, లక్ష్మయ్యలు ఉగాది-శ్రీరామ నవమి అంశాలపై పద్యాలను ఆలపించి పలువురి చేత ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమం లో రామాయణ భానువు పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహితీ వేత్త ఆచార్యా కసిరెడ్డి వెంకటరెడ్డి, సినీ నటులు సి.వి.ఎల్ నరసింహారావు, పద్య సారస్వత పీఠం అధ్యక్షులు, అవధాని అవుసల భాను ప్రకాశ్, ఐ.ఎ.ఎస్ అకాడమీ చైర్మన్ ఆకెళ్ల రాఘవేంద్ర, మరుమాముల దత్తాత్రేయ శర్మ ల చేతుల మీదుగా సన్మానం పొందారు.

## పంద్రాగష్టులోగా రైతు ఋణమాఫి

(మొదటి పేజీ తరువాయి)





రైతులకు 500 బోనస్ కలిపి వారు పండించిన ప్రతి గింజను కొంటాము అని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 10 లక్షల ఆరోగ్య భీమా, మహిళలకు 2500 చేయుత పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వాని పడగొడతామని చెప్పడం రాజ్యంగ విరుద్ధం అని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 14 స్థానాల్లో ఎంపిలు గెలుస్తే ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన బిడ్డకు మంత్రి పదవి కట్టబెడతాం అని సియం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నడిగడ్డ రాజకీయం ద్వారా ఉమ్మడి జిల్లాలో దివాలకోరుతనానికి దిగజారిన మాజీ మంత్రి డికె అరుణ పాలమూరు జిల్లాకు చేసింది ఏమిలేదు అని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల మోడీ పాలనలో పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హెూదా కల్పించలేదు, నారాయణపేటకు మంజూరు అయిన సైనిక పాఠశాల కాకెత్తికవెళ్ళింది. కృష్ణ-వికారాబాద్ రైల్వేలైన్ ఊసేలేదు. నారాయణపేట - కొడంగల్ - మక్తల్ ఎత్తిపోతల పతకం మాటేలేదు. ఇవ్వన్ని మరిచి డికె అరుణ ఎంపి పదవి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తుంది తప్ప మరొకటి లేదు అన్నారు. అతిపూరతనమైన నారాయణపేట మున్సిపాలిటికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి డికె అరుణ ముమ్మాటికి దొరసాని అని వొల్లంత అహంకారంతో కూడిన దొరసాని కావడంవల్ల బిసిలు, ముదిరాజులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. బంగ్లా రాజకీయాలను మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా నడిపేందుకు ఆమె పోటీలో ఉన్నట్లు కనబడుతుందన్నారు. చిట్టెం నర్సిరెడ్డి పేరు చెప్పుకొని రాజకీయ లబ్ధికోసం చూస్తున్న ఆమెను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈ బహిరంగ సభలో ఎమ్మేల్యేలు వాకిటి శ్రీహరి, చిట్టెం ఫర్నికా రెడ్డి, జి. మధుసుధన్‌రెడ్డి, అనురూధ్‌రెడ్డి, యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్‌పి చైర్మన్ సరిత, మాజీ ఎమ్మేల్యే గురునాథ్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాస్ కార్పోరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, ఎఐసిసి సంపత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు శివకుమార్‌రెడ్డి, మన్నె జీవన్‌రెడ్డి, ఎపి జితేందర్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం



**వెల్దండ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల లా కలిసి పని చేద్దామని చేరుకూర్ మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బహుజనులకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తన ఆరు సంవత్సరాల అత్యున్నత పదవిని తృణప్రాయంగా వదిలిపెట్టి బహుజనులకు సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్నబహుజన మేధావి అయిన రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరుగే అవకాశం ఉందనీ ఆయన అన్నారు. నిరంతరం బహుజనుల మేలుకోరే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చట్టసభలకు పంపిస్తే ఈ ప్రాంతానికి , దేశానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తగుళ్ల కొండల్ యాదవ్, ఈదులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఛైర్మెన్ డా. ఆంజనేయ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో ఐజ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పటల్ నందు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. సందర్భంగా పేషెంట్ల మధ్యలో కేక్ కటింగ్ చేసి ఐజ మండలానికి చెందిన 80 మంది పైగా గర్భిణీ స్త్రీలకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. జై నడిగడ్డ యువత జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ ముదిరాజ్, జిల్లా సమన్వయకర్తలు వీరేష్, సత్యం, టిఆర్ఎస్వి జిల్లాకో-ఆర్డినేటర్ మాల మల్లికార్జున్, టిఆర్ఎస్వి తాలూకా కో-ఆర్డినేటర్ వీరేష్,ఐజ మండల జై నడిగడ్డ యువత సమన్వయకర్తలు అశోక్ గౌడ్, మద్దిలేటి వీరేష్, ముగోనిపల్లి ఆంజనేయులు, శివన్న, బిఆర్ఎస్వి నాయకులు మహేందర్, అనిల్ విజయ్ పాల్గొన్నారు.

## యనగుందేలో డీకే అరుణ ప్రత్యేక పూజలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** యానగుందే మాణికేశ్వరి ఆశ్రమంలో సోమవారం భారతీయ జనతాపార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు ఆమె వెంట భాజపా సీనియర్ నాయకులు నాగురావు నామాజీ రతంగ్ పాండు రెడ్డి బిజెపి యువనాయకులు సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య



**బిజినపల్లి మేజర్న్యూస్:** కొంతకాలం మనస్థాపంతో బాధపడుతున్న ఇండ్ల నరేందర్ (22) అనే యువకుడు ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఇంట్లో ఉరేస కొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. సోమవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మం డలంలోని వట్టెం గ్రామానికి చెందిన మృతుడు కొంతకాలం క్రితం తల్లి చనిపోవడం ఇద్దరు తమ్ముళ్ళు చిన్నవాళ్ళు కావడంతో కుటుంబ భారం మీద పడడంతో హైదారాబాద్ లో అటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ రోజు రోజుకు ఇబ్బంది కావడంతో మనస్థాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. మృతుడికి తండ్రి ఇండ్ల రామచంద్రయ్య, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. ఈఘటనపై పోలీసులకు ఏలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

# ఉపాధి హామీ పనులపై 14వ విడత సోషల్ ఆడిట్ తనిఖీలు

- 17, 18, 21తేదిలలో గ్రామ సచివాలయాల్లో గ్రామసభలు
- 22న ఉపాధి హామీ పనులపై మండల స్థాయి సామాజి తనిఖీ ప్రజావేదిక

**లింగాల ,మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన సక్రమంగా నిర్వహించాలని సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి నరసయ్య తనిఖీ బృందాలకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై 14వ విడత సోషల్ ఆడిట్లో భాగంగా తనిఖీ బృందాలకు శిక్షణ ఇస్తూ తగిన సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారాన్ని సేకరిస్తూ తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని కోరారు. 2023 ఏప్రిల్ నుండి మార్చి 2024 వరకు మండలంలో మూడు కోట్ల 17 లక్షల రూపాయల పనులు జరిగాయని, గ్రామాలలో జరిగిన ఈ పనులకు మాత్రమే తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరి ఒత్తిడీలకు లొంగకుండా సక్రమమైన రీతిలో పనిచేయాలని కోరారు. ఉపాధి హామీ గ్రామ సభలు రెండు విడతల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తొలివిడతలో ఈనెల 17న దత్తారం, మగ్దూంపూర్, శాయిన్పేట, శ్రీరంగాపురం, క్యాంపు రాయవరం, రాంపూర్, చెన్నంపల్లి, అవుసలికుంట, ఎంసితండా, కేసీ తాండ, 18న సురాపురం, లింగాల గ్రామపంచాయతీల్లో క్షేత్రస్థాయిలో ఉపాధిహామీ పనుల తనిఖీల నివేదికను గ్రామసభల్లో తనిఖీ బృందాలు వెల్లడిస్తారని తెలిపారు. 2వ విడతలో 21నజిలుగుపల్లి, అప్పాయిపల్లి, బాకారం, కోమటికుంట, కొత్తకుంటపల్లి, ధారారం, వల్లభాపూర్, పద్మన్నపల్లి, అంబటిపల్లి, అప్పాపూర్ పెంట, రాయవరం గ్రామ సచివాలయాల్లో గ్రామ సభలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో 22న లింగాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి వేలం పాట ద్వారా రు.36వేల ఆధాయం



**లింగాల, మేజర్న్యూస్:** మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి టెంకాయలు వేలం పాట ద్వారా 36వేల రూపాయల ఆదాయం వచ్చింది. నల్లమల అటవి ప్రాంతంలో సలేశ్వరంలో వెలసిన లింగమయ్య స్వామిని కొలుస్తూ ప్రతి ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించుకునే ఉత్సవాలలో టెంకాయలు అమ్మడానికి సోమవారం అప్పాయి పల్లి గ్రామంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రవీంద్రాచారి అధ్యక్షతన సోమవారం వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం తెలిపారు. టెంకాయల వేలంలో పాల్గొన్న నెల్లికుదురు శ్రీకాంత్ అత్యధికంగా 36 వేల రూపాయలు పాడి కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి, సలేశ్వరం లు మాట్లాడుతూ అప్పాయి పల్లి మీదుగా కాలినడకన సలేశ్వరం వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గిరిజ గుండాల సమీపం వరకు వాహనాలు వెళ్తాయని అక్కడినుండి భక్తులు పూర్తిగా అడవిలో కాలినడకన సలేశ్వరానికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. వేలంపాట ద్వారా వచ్చిన ఇట్టి ఆదాయాన్ని ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి,ఉత్సవాలను నిర్వహించేందుకు వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, శ్రీహరి ,గోవర్ధన్, కమిటీ కోశాధికారి మార్కం శివ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన




**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని అన్నారం తండాలో మహిళ శిశు సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కులు రక్షణ చట్టాలపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి బాలల పరిరక్షణ విభాగం సభ్యులు, సోషల్ వర్కర్ నరేందర్ నేరుగా కూలీల దగ్గరికి వెళ్లి పలు అంశాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు ఉన్నవారిని బాల బాలికలుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు, బాల్యవివాహ నిషేధ చట్టం- 2006 ప్రకారంగా 18 సంవత్సరాలు నిండిన బాలికలకు, 21 సంవత్సరాలనుండిన బాలులకు మాత్రమే వివాహం చేయాలని వివరించారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా వారికి పుట్టే పిల్లలకు శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, ఇతర సమస్యలు ఏర్పడతాయని తెలిపారు, బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం(పోక్సో)-2012 అంశంపై, పిల్లలపై మాధకద్రవ్యాల ప్రభావం, మంచి స్పర్శ, చేడు స్పర్శ తదితర చట్టలపై అవగాహన కల్పించారు, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలు చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు1098,112,100 నెంబర్ల పై అవగాహన కల్పించారు, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు, కార్యక్రమంలో అన్నారంతండా ఉపాధిహామీ ఫీల్డ్ ఆసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కందేన్పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పాల్గొన్న డీకే అరుణ



**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కందేన్ పల్లి గ్రామంలో సోమవారం మహబూబ్ నగర్ బిజెపి అభ్యర్థి %ఙఖ% అరుణమ్మ పర్యటించారు ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను అఖండ మెజారిటీతో విజయం సాధించేలా ఆశీస్సులు అందించాలని హనుమంతుడిని వేడుకున్నారు స్థానిక బిజెపి నాయకులు.అరుణమ్మకు ఘన స్వాగతం తో మంగళ హరతులు, బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి అంజి బిజెపి పెద్దలు రతంగ్ పాండు రెడ్డి సత్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి పత్రం



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలపరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు ఉపాధ్యక్షులు బాలస్వామి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం వారు ఉపాధి కూలీలతో కలిసి వారిసమస్యలను పరిష్కరించాలంటూ ఎంపీడీవో విజయభాస్కర్ కు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా పనులు చేస్తున్న కూలీలకు బిల్లులు రావడం లేదని వారన్నారు.ఉపాధి కూలీలకు పనులు చేస్తున్న ప్రదేశంలో టెంట్లు మెడికల్ కిట్టు కనీసం మంచినీటి వసతి కూడా కల్పించకుండా కూలీలతో పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని వారన్నారు. వడ దెబ్బ తగిలి అక్కడక్కడ ఉపాధి కూలీలు మరణిస్తున్న అధికారులు కూలీలకుభద్రత కల్పించకుండా పనులు చేయిస్తున్నారని వారు విమర్శించారు. వడదెబ్బతో మరణించిన కూలీలకు 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి జాబ్ కార్డులు అందజేసి పనులు కల్పించి సకాలంలో బిల్లులు చెల్లించాలనివారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల వెంకటయ్య నరసింహ బాల నారాయణ వెంకటయ్య బాలరాజు పెంటయ్య నరేష్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్‌లో బస్సులకు ఇబ్బందిగా ఉన్నా స్థాంబాలను తొలగిస్తున్నా విద్యుత్ అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ పరిధిలో గల కొత్త బస్టాండ్ దగ్గర ఆర్టీసీ బస్ లు డిపో లోపలకి పోకుండా అడ్డంగా విద్యుత్ తీగలు కిందికి ఉండడం తో గత కొన్ని రోజులుగా ఆర్టీసీ డ్రైవర్లు చాల ఇబ్బందులు పడ్డారు. ఇట్టి విషయం సొసైల్ మీడియా లో వైరల్ కావడంతో ఐజ విద్యుత్ అధికారులు స్పందించి క్రిందికి ఉన్నా విద్యుత్ తీగల ను తొలగించి. వాటి స్థానంలో బస్ లకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పైకి ఉండే విధంగా కొత్త స్తంబాలు ఏర్పాటు చేశారు. విద్యుత్తు ఏ ఈ నరేందర్ రెడ్డి. లైన్ మెన్ సర్వో త్తమ్‌తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుబాబుల్ తోట దగ్ధం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** బుడమనస్పు గ్రామానికి చెందిన శేఖర్ కోళ్ల ఈశ్వర్ రాజు అనే రైతులకు సంబంధించి ఆరు ఎకరాల సుబాబుల తోట లో మంటలు చెలరేగడం తో అగ్నిమాప సిబ్బందికి సమాచారం ఇవ్వగా. అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకుని అంటుకున్న మంటలను ఆరిపి వేయడం జరిగింది. పక్కన ఉన్న పొలాల రైతులు ఉపయోగించుకున్నారు. 6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ రైతులు బాధితులు కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు,కూల్ వాటర్ బాటిల్, ర్యాక్ వితరణ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని యన్మన్గండ్ల గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటమ్మ జీహెచ్ఎం ఫతేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు.తన స్వంత గ్రామానికి ఏదో సేవ చేసే అవకాశం రావడంతో ఆ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన ఆరోగ్య ఉపకేంద్రమునకు ఒక ర్యాకు,నాలుగు కుర్చీలు,కూలెంట్ వాటర్ బాటిల్ డొనేట్ చేసి ఆమె యొక్క ఉదారత్వాన్ని చాటుకున్నారు.అందుకుగాను మేడమ్ కి కృతజ్ఞతాభావంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర సన్మానం చేశారు.దాతలు ఈ రకంగా సహాయ సహకారాలు అందించాలని వారి మేలుని మేమెప్పుడూ మరవమని డాక్టర్ నరేష్ చంద్ర సూచించారు. కలమ్మ, అవినాష్ కేజియా ,రజిత, అలివేలు పాల్గొన్నారు.

# కృష్ణానది బ్యాక్ వాటర్‌ను పరిశీలన

### - రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** కృష్ణా నది కోతిగుండం శ్రీశైలం బ్యాక్ వాటర్ ను పరిశీలించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు ఉదయ్ కుమార్, తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి సందీప్ కుమార్ సుల్తానియా రిజర్వాయర్లో నీటిలభ్యతను పరిశీలించారు. కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ కోతిగుండం వద్ద నీటి నిలువలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి నీటి లభ్యత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి లో జిల్లా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటిని ఎత్తిపోతలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నాగర్ కర్నూలు జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారించేందుకు తీసుకున్న చర్యలను ఆయనకు వివరించారు. ఆయన వెంట మిషన్ భగీరథ అధికారులు తదితరులు ఉన్నారు.

# బీజేపీతోనే బడుగుల జీవితాల్లో వెలుగులు సాధ్యం

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీపాచారి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు రావాలంటే బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీపాచారి అన్నారు. మండలంలోని ఖానాపూర్లో సోమవారం ఇంటింటికి తిరిగి పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ పార్టీ బలర్చిన ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ను అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి విజయవంతంగా అమలు చేస్తున్నారని వివరించారు. దేశాన్ని విచ్ఛినం చేయాలనుకునే అంతర్గత శక్తులను, అంతర్జాతీయ దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రపంచంలో ఎదురులేని శక్తిగా భారతదేశాన్ని మార్చారని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యతతో పాటు ఆర్థిక పటిష్టత కొనసాగాలంటే కేంద్రంలో మూడోసారి నరేంద్రమోడి ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం రావాలంటే బీజేపీ అభ్యర్థిని నాగర్కర్నూల్ ఎంపీగా గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు భూషయ్య, జిల్లా నాయకులు నారాయణాచారి, మలిశెట్టి వెంకట్ రెడ్డి, దోమ తిరుపతి రెడ్డి, అతినారపు తిరుపతయ్య, మట్ట వెంకట్రాములు గౌడ్, డారెడ్డి కొండారెడ్డి, సింహా రెడ్డి, కావలి రాములు, కపిలవాయి శేఖర్ తదితరులు ఉన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే ది జలదీక్ష కాదు... కాంగ్రెస్ పై జలసి దీక్ష.

### - కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల ప్రజలపై ప్రేమతో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జల దీక్ష చేయడం లేదని. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక జలసితో దీక్ష చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. గతంలో మీరు గోనుపాడు గ్రామం దగ్గర మిషన్ భగీరథ త్రాగునీటిని మీ క్రషర్ కోసం అక్రమంగా నీటిని మళ్ళించుకున్నప్పుడు జల దీక్ష గుర్తుకు రాలేదా ఎమ్మెల్యే..? దానికి మొదట సమాధానం చెప్పండి. ర్యాలంపాడు రిజర్వాయరులో ఏనాడైనా నాలుగు టీఎంసీల నీటిని నింపరా..? దానికోసం కదా మీరు జలదీక్ష చేయాల్సింది. ర్యాలంపాడు రిజర్వాయర్ ధన దోపిడిలో పాపం ఎవరిదో ప్రజలందరికీ తెలుసని, నడిగడ్డ ప్రాంతంలోని కృష్ణానది పరివాహక గ్రామాలలో నిషేధిత క్యాట్ ఫిష్ చెరువులకు అక్రమంగా కృష్ణ నీటిని తరలించుకున్నపుడు గుర్తుకు రాలేదా జలదీక్ష..? ఆంధ్ర వ్యాపారస్తులతో కుమ్మక్కులో భాగంగానే క్యాట్ ఫిష్ చెరువులకు కృష్ణ నీటి తరలింపు వాస్తవం కదా..? దీనిపై నడిగడ్డ ప్రజలకు సమాధానం చెప్పి జలదీక్ష చేస్తే బాగుండేది. మీకు నడిగడ్డ ప్రజలపై ప్రేమ లేదు. కేవలం నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై జలసితోనే ఈ దీక్ష చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. కేసీఆర్, కేటి ఆర్, హరిశ్ రావుల మెప్పు కోసమే తప్ప, మీకు ప్రజలపై ఎలాంటి గౌరవం లేదనేది తేటతెల్లమైంది. ఎవరైనా జలదీక్ష చేయాల్సివస్తే ఉదయం 9 గంటలకో లేక పది గంటలకో దీక్ష ప్రారంభిస్తారు. కానీ మధ్యాహ్నం 12.30 గంటలు దాటితే కూడా దీక్షలో కూర్చోలేదంటే మీ చిత్తశుద్ధి ఏమో అర్థం అవుతుంది. కేవలం ఉనికి కోసం, మెప్పుకోసం చేసే దీక్షలను ప్రజలు విశ్వసించారని విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పెదొడ్డి రామకృష్ణ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్ గౌడ్,నందిన్నె రాఘవేంద్ర, గుంతాబాయి శ్రీను,రామకృష్ణ,గుడ్డెందొడ్డి నర్సింహులు, గోవింద్ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ పద్ధతిలో విద్యా బోధన విద్యార్థులకు ఎంతో అవసరం

### - గుండ్ల పొట్లపల్లి గ్రామంలో డిజిటల్ టీవీల పంపిణీ చేసిన ప్రముఖ సింగర్ బేబక్క





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు విద్యా బోధన చేస్తే చదువుపై వారికి మరింత ఆసక్తి పెరుగుతుందని, డిజిటల్ క్లాసుల ద్వారా ప్రతి అంశం విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోగలుగుతారని ప్రముఖ సింగర్, బేబక్క ఫౌండేషన్ ఫౌండర్ మాధవి నెక్కంటి పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల కు ఆమె డిజిటల్ టీవీ ని అందజేశారు. ఈ సందర్భంగా బేబక్క మాట్లాడుతూ డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగుతుందని, విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి పెంచుకునేందుకు ఈ డిజిటల్ టీవీలను బహూకరించేందుకు ముందుకు వచ్చినట్టు ఆమె తెలిపారు. బేబక్క ఫౌండేషన్ ద్వారా కేవలం గుండ్ల పొట్లపల్లి గ్రామ పాఠశాలకే కాకుండా జడ్చర్ల నియోజకవర్గంలోని మరిన్ని పాఠశాలలకు ఈ డిజిటల్ టీవీలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అంతకుముందు విద్యార్థులకు పండ్లు, స్వీట్లు, బిస్కెట్లు బేబక్క పంపిణీ చేశారు. పాఠశాలకు డిజిటల్ టీవీని అందజేయడం పట్ల పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు బేబక్కను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశి కళా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీత శ్రీనివాస్ నాయక్, గుండ్ల పొట్లపల్లి శంకరయ్య, రాజశేఖర్ రెడ్డి, తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు(జాతర)




**గోపాలపే మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవాలయం లో 16 మంగళవారం నుంచి 20వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు( జాతర) కార్యక్రమాలు నిర్వహించబడనని కార్యనిర్వాహకులు తెలిపారు 16న ఉదయం 10 గంటల నుండి అంకురార్పణ, ధ్వజారోహణ, రాత్రికి దేవత ఆహ్వానము బేరి పూజ, జరుగును 17న ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు నిత్య నైమితికము, హెూమము, బలిహరనము, ఉదయం 10:00 నుండి శ్రీ స్వామివారి కళ్యాణం, సాయంత్రం 6 గంటలకు నుండి 8 గంటల వరకు నిత్య నైమిత్తికము, హెూమము, బలిహరణము, 18న ఉదయం 9 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు నైమితికము, హెూమము, బలిహరణ, జరుగుతుందన్నారు 19న ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిత్య నైమితికము, రాత్రికి రథోత్సవం, అత్యంత వైభవంగా జరుగును అని తెలిపారు 20న ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిత్య నైమితికము, రాత్రికి పూర్ణాహుతి, జీ హెూమము, దేవత విసర్జన, నిర్వహించబడదని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అంటున్నారు తస్మాత్ జాగ్రత్త

### - బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థి పంబలి బాలస్వామి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ నీ గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తానని చెప్తుంది, అంతేకాకుండా ముస్లింలకు క్రిస్టియన్లకు ఓటు హక్కు లేకుండా చేస్తానంటుంది, ఒకవేళ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తే కాంగ్రెస్ గాని, బీఆర్ఎస్ గాని ,ఇతర ఏ పార్టీలు గాని ముసలి కన్నీరు కారుస్తారే తప్ప రాజ్యాంగాన్ని కాపాడలేరు, అంటే ఈ భారత దేశంలో అన్ని రాజకీయ పార్టీలు బ్రాహ్మణ బానియా క్షత్రియ ఈ మూడు వర్ణాల చేతిలో ఉన్నాయి, వీళు 10 నుంచి 12 శాతం లేని ఆధిపత్య కులాలు, మనువాదమే వాళ్ళ రాజ్యాంగం ,లేకపోతే పాలకులు కాలేరు ,కాబట్టి వాళ్లు భారత రాజ్యాంగాన్ని కాపాడలేరు, భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే, ఈ దేశంలో కమ్యూనిస్టులు అంబేద్కరిస్టులు, కవులు కళాకారులు, మేధావులు అన్ని సామాజిక ప్రజా సంఘాలు ఏకమై ఐక్య కార్యచరణతో ఆలోచించి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పంబలి బాలస్వామి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## ఒలింపియాడ్ ఎగ్జామ్ లో శ్రీకాకతీయ విద్యార్థులకు బంగారు పథకాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** 2023-24 విద్యా సంవత్సరానికి అపెక్స్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ పరీక్ష లో నాగర్‌కర్నూల్ జిల్లాఅచ్చంపేట పట్టణంలోని శ్రీకాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి నాలుగు బంగారు పతకాలు మరియు మూడు వెండి పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు కోట ప్రణిత్, రుద్రస్రా, ప్రద్యుమాన్, లుప్తిక వెండి పథకాలు సాధించిన విద్యార్థులు సుహాస్ చౌహన్, నందీశ్ గౌడ్, అభిమన్యు లను సోమవారం స్థానిక ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు సూర్య, రామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహెూత్సవ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ చైర్మన్



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కర్నూల్ రోడ్డు బీవీర్ రెసిడెన్సీ హాల్లో జరిగిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడ్ మనుమడు నామకరణ మహెూత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరై బాబుకి మరియు తల్లిదండ్రులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతోను వర్ధిల్లాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో : కౌన్సిలర్ నరహరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.కోటేష్ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రిగా సిర్సనగండ్ల దేవాలయం

## - ఈనెల 16 నుంచి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు






**చారకొండ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అపర భద్రాద్రిగా పేరు గాంచిన నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిర్సనగండ్లలోని అయోధ్యనగర్ (గుట్టు) పై వెలసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుంచి 22వ తేది వరకు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. శ్రీరామ నవమిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సీతారామచంద్రస్వామి దేవాలయంలో కనువపండువగా బ్రహ్మోత్సవాలను దేవస్థాన పాలకులు ఘనంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న దేవాలయం ఉత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ దేరం రామశర్మ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి దేవాలయంతో పాటు ఇతర దేవాలయాలకు కూడా రంగులు వేసి విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయ అభివృద్ధికోసం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు మంజూరు చేయించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. ఏకశిలపై రాములోరి ఆలయం : 300 అడుగులకు పైగా ఎత్తున్న కొండపై 60 ఎకరాలకు పైగా విస్తీర్ణం గల ఏకశిలపై సీతారామచంద్రస్వామి దేవాలయంతో పాటు దత్తాత్రేయ మందిరం, ముక్కిడి పోచమ్మ ,శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, రామకోటి స్థూపం, భక్తులు స్నానాలు చేసేందుకు రెండు కోనేర్లు, ఆలయానికి పడమిటి దిక్కున ఎత్తైన కొండపై అఖండ గుట్టు ఉంది. ఈ బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షాలాది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణంం మాదిరిగానే ఇక్కడ కూడా సీతారాములు కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఆలయ చరిత్ర 15వ శతాబ్దంలో సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం జరిగి ఉంటుందని ఆలయంలో రాతిబండపై చెక్కిన ఆధారాల ప్రకారం పురానాలు చెపుతున్నాయి. అంతకు ముందు ఈ కొండపై దత్తాత్రేయ మందిరం, పోచమ్మ గుడి వుండడంతో ఈకొండకు దత్తగిరి అనే పేరు కూడా ఉన్నట్లు ప్రతితి. ఆకాలంలోనే సిర్సనగండ్ల గ్రామానికి చెందిన దేరం రామయజ్వీ దత్త మందిరంలో దత్తాత్రేయ స్వామిచే రామతారక ఉపదేశం పొంది ప్రతి నిత్యం దత్తాత్రేయ స్వామికి సకలోపచార పూజలు చేసి రామతారక సిద్ది పొందినారు. రామతారక సిద్ది ప్రభావముచే దేరం రామయజ్వికి సీతారామలక్ష్మణులు స్వప్నం (కళ)లో దర్శనమిచ్చి ఈప్రాంతం చాలా పవిత్రమైంది. ఇక్కడ రోకలి శబ్దం కాని కోడికూతగాని వినిపించదు. ఖమ్మం జిల్లా భద్రాచలానికి దగ్గరుండే పాల్వంచ సమీపంలోని రావిచెడు గ్రామంలోని పురోహితుడు భాస్కరుడనే వారి ఇంటి పెరట్లో కాకార సాదు కింద సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి మూల విగ్రమాలు ఉన్నాయని వీటిని భద్రాచలంలో ప్రతిష్ఠించాలని ఆవిగ్రహాలను ప్రతిష్ఠ సమయానికి చేర్చలేని కారణంగా అక్కడ వేరే విగ్రహాల ప్రతిష్ఠ జరిగిందని అడి విగ్రహాలను తీసుకొచ్చి ప్రతిష్టిస్తే నిత్య ధూప దీప నైవేద్యాదులే గాక ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు జరుపుటకు అన్ని విధాల శక్తి సామర్థ్యాదులను కలుగజేసి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ప్రసిద్ది క్షేత్రంగా విలసిల్లగలదని తెలిపి అంతార్ధనమైనట్లు ప్రతితి. మరుసటి రోజే రామయజ్వీ తమ గ్రామ పెద్దలతో స్వప్నం (కళ)లో జరిగిన విషయాన్ని వివరంచడంతో గ్రామపెద్దలు ఎడ్లబండ్లు, గుర్రాల మీద పాల్వంచ గ్రామానికి చేరుకుని అక్కడి రాజుగారికి రామయజ్వీ స్వప్నం (కళ)లో జరిగిన విషయాన్ని తెలుపడంతో ఆరోజు రావిచెడు గ్రామంలోని బాస్కరుని ఇంటికి వెళ్లి ఆవిగ్రహాలను బయటికి తీసుకొని వస్తుండగా రావిచెడు గ్రామస్థులు ఆంజనేయస్వామి విగ్రహాన్ని మా గ్రామంలోనే ప్రతిష్ఠించాలని రామయజీని వేడుకోగా ఆంజనేయస్వామి విగ్రహాన్ని గ్రామస్థులకు ఇచ్చి సీతారామ లక్ష్మణుల విగ్రహాలను తీసుకొని సిర్సనగండ్ల గ్రామానికి చేరుకున్నారు.

●బ్రహ్మోత్సవాల వివరాలు : ఈనెల 16వ తేదీన మాస కల్యాణోత్సవంతో మహానివేదిక, మహా నీరాజనం, తీర్ధప్రసాద వితరణ, ప్రదోష రాజోపచారములు, ఎదుకోళ్లు, స్వామివారికి పల్లకిసేవ, 17న మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి మమకల్యాణోత్సవం, హనుమత్ సే, 18న చిన్న రథం (పూలతేరు.) 19న గరుడసేవ, 20న పెద్దరథం (బ్రహ్మోత్సవం) 21 గజసేవ, దోపోత్సవం, నాగబలి, పూర్ణహుతి, అభిషేకం, అర్చనాదులు, 22న శివదత్తాత్రేయ, పరుశరామ, పోచమ్మతల్లి దేవాలయాల్లో ప్రత్యేక అర్చనాదులు, రాత్రి పల్లకిసేవ, ద్వాదశ ఆరాధన, చక్రతీర్థం ఏకాంతసేవ కార్యక్రమాలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు.

●బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు : శ్రీరామ నవమిని పురస్కరించుకుని సిర్సనగండ్ల గుట్టపై జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాలకు వచ్చె భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గుట్టపైన వాహనాలను నిలిపేందుకు పార్కింగ్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతులు ఏర్పాట్లు చేస్తున్నాం. గుట్ట కింద దుకాణం దారులు, ప్రజలు, భక్తులు దేవాలయ పాలకులకు సహకరించాలి. జాతర సమయంలో గుట్ట కింద షాపులు పెట్టె వారు దేవాలయం నుంచి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలి. దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి. సీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధి గురించి ప్రభుత్వం దృష్టికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తీసుకెళ్లి దేవాలయ అభివృద్ధితో పాటు పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజవంతం చేయాలి. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయం.

## ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాలలో సింపోజియం నిర్వహణ - జిల్లా స్వీప్ నోడల్ అధికారి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాలలో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో భాగంగా, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం సింపోజియం కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ చైతన్యంకోసం విద్యార్థులు, నూతన ఓటర్లు కృషి చేయాలని జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పిలుపునిచ్చారు. స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ,ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని, 18సం. దాటిన ప్రతీ వారందరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. “ఎన్నికల పర్వం, దేశానికి గర్వం” అనే నినాదంతో విద్యార్థులు, వాలంటీర్లు ఎన్నికల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. “ఓటు వజ్రాయుధమని, ఓటును ఆయుధంగా వాడుకొనే ప్రజలే ప్రభువులని” సందేశమిచ్చిన బీ.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకిచ్చిన ప్రజాస్వామిక హక్కులను గుర్తు చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, లైబ్రేరియన్ అంజనేయులు, అధ్యాపకురాలు పుష్పలత,కళాశాల సిబ్బంది, పర్యవేక్షక బృందం పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి తాగునీరు అందించాలి - ఎంపిపి సోమేశ్వరమ్మ



**చిన్నంబావి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సోమేశ్వరమ్మ,అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్ పర్సన్ లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భం ఎంపిపి సోమేశ్వరమ్మ మాట్లాడుతూ మంచినీటి సమస్య ప్రతి గ్రామంలో ఉందని దానికి కావాల్సిన ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పని చేయాలని మొదటగా మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలని అది సాధ్యం కానీ ఎడల అడుగంటిన బోర్లను చేతిపంపులను రిపేరు చేయించి వాడుకోవాలని కొన్ని గ్రామాల్లో అది కూడా సాధ్యం కాకపోతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరును ప్రజలకు అందించాలని అధికారులు కోరారు. అదేవిధంగా చిన్నంబావి మండల కేంద్రంలో జూరాల కాలువ మీద ఉన్న డబ్బులను వెంటనే తొలగించాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన జడ్పీ చైర్పర్సన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేస్తేనే మండలం లో అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గతంలో కొన్ని డిపార్ట్మెంట్లో అవకతోకలు జరిగాయి కానీ ఇకపై అలాంటి తప్పులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం జూన్ 4 నుంచి ఈజీఎస్ ద్వారా ప్రతిదీ కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా ఒక మంచి నెట్వర్క్ తయారు చేసింది. గత నాలుగేళ్లలో చిన్నంబావి మండలం ఎంతగానో అభివృద్ధి చెందిందని రానున్న రోజుల్లో చిన్నంబాయి మండలం రూపురేఖలు మారుతాయని అది ఫోర్ లైన్ వే సోమశిల సిద్దేశ్వరం వంతెన పూర్తి అయితే ఇక్కడ ఎన్నో పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశం ఉంది అన్నారు. ఈ సమావేశం లో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ , ఎంపిడిఓ రమణరావు, ఎంపిఓ రామస్వామి, ఏ ఈ అప్పలనాయుడు, తేజ, వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీ లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కల్వకుర్తి నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. కల్వకుర్తి ప్రాంతా అభివృద్ధి గురించి చర్చించినట్లు వివరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు ఆనంద్ కుమార్, భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, రామ కృష్ణ తదితరులు ఉన్నారు.

## దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండలంలోని పెద్దముద్దునూరు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల శుభసందర్భాని పురస్కారించు కొనిశ్రీ సీతారామాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి కబడ్డి పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలకు ముఖ్య అతిధి గా విచ్చేసినటువంటి నాగర్ కర్నూల్ సీఐ శ్రీ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ యువకులకు విద్య తో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అంటూ క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకోవాలని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్దముద్దునూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ రమణా రావు గారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని గ్రామ యువత తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణయ్య మాజీ ఎంపీటీసీ రమణారావు ,ఉప సర్పంచ్ శ్రీమతి భగవంతు గౌడ్ ,వార్డు మెంబర్లు, దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రావు ,కమిటీ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## రెవరెండ్ పాస్టర్ లకు సన్మానం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** లిపాస్టర్స్ నుండి రేవరెండ్ గా ఆర్డినేషన్ (అభిషేకం) పొందిన పాస్టర్లను మాజీ వార్డ్ సభ్యులు,తొలి మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(ముడా) డైరెక్టర్ వై. జి.ప్రీతం దంపతులు సన్మానించారు. జడ్చర్ల బేతని యం.బి.బ్రాంచ్ చర్చికి చెందిన పాస్టర్లు రెవరెండ్ జి.స్టీవెన్ రాజ్, కే.ఎలిషా లను ప్రీతం దంపతులు శాలువా పూలమాలతో సన్మానించారు. వీరు జడ్చర్ల మండలంలోని కొండేడు, కిష్టంపల్లి లో పాస్టర్స్ గా పరిచర్య చేస్తున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీరామ్ నాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని గోకుల్ నగర్ కాలనీకి చెందిన గిరిజన యువకుడు కాట్రావత్ శ్రీరామ్ నాయక్ సోమవారం బిఆర్ఎస్ పార్టీ నుండి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన శ్రీ రామ్ నాయక్ ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పనిచారు ఈ సందర్భంగా శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ పార్టీకి కట్టుబడి ఉండి పని చేస్తానని అన్నారు. శ్రీరామ్ తో పాటు గోకుల్ నగర్ కు చెందిన పలువురు యువకులు పవన్ , చంటి, చిన్న, కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరడంతో. కాలనీవాసులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల వరిధి లోని ఉల్లిగుండం గ్రామం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి కూతురు విహవ వేడుకల్లో నారాయణ పేట ఎమ్మెల్యే చిటెం పర్ణిక రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిటెం అభిజయ్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి -జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వేసవి సెలవులు ముగిసేలోగా నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై సోమవారం ఐడిఓసి కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 839 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటికి అంచనాలు రూపొందించాలన్నారు. కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో తాగునీరు, తరగతి గదుల్లో బ్లాక్ బోర్డ్, కిటికీలు, తలుపులు, ఫ్యాన్లు, సీసీ కెమెరాల ఏర్పాట్లతో పాటు చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర పనులను స్థానికంగానే పూర్తి చేయించాలన్నారు. ప్రతి పాఠశాలకు 25 వేల చొప్పున విడుదల చేసిన నిధులతో పనులన్నిటినీ పూర్తి చేయించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల మరమ్మతుల పనులను వేసవి సెలవుల కంటే ముందుగానే పూర్తీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరు అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో రాగల 15 రోజుల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్, ర్యాంపులు, మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలుపెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫోటోలను సంబంధిత వెబ్సైట్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలని అన్నారు. ప్రతిరోజు పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వేసవిలో త్రాగు నీటి సరఫరా పై గ్రామాలు,పట్టణాల్లో నిరంతరం పర్యవేక్షించి త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమికృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా మండల, ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, మిషన్ భగీరథ ఎ.ఇ.లు,డి. ఈ .లు,ఎం.పి. ఓ లతో జిల్లా కలెక్టర్ త్రాగు నీటి సరఫరా పై మండలాలు,పట్టణాలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.డి.ఎఫ్ ద్వారా మంజూరు చేసిన త్రాగు నీటి సంబంధిత బోర్ వెల్, లు,మోటార్ లు,పైప్ లైన్ పనులు ప్రగతి లో నున్నవి అన్నె కూడా వారం రోజుల్లోగా వెంటనే పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో 186 పనులు మంజూరు చేసినట్లు,పనులన్నీ ప్రగతి లో నున్నట్లు,వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.బోర్ వెల్ ఏర్పాటు చేసిన చోట మోటార్ 24 గంటల్లో బిగించాలని అన్నారు. ఏ. ఈ.లు,డి. ఈ.లు పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. త్రాగు నీటికి సమస్య పనులు క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించాలని, పనులు ఉన్న చోట,భూగర్భ జలాల నివేదిక ప్రకారంగా బోర్లను ఫ్లషింగ్ డిపెనింగ్ చేయాలని,గేట్ వాల్స్, మోటార్లను, చేతి పంపులు,మరమ్మతులు చేయాలని, పైపులైన్ల లీకే జీలు సరి చేయాలని ఆదేశించారు. అధికారులు త్రాగునీటిపై సమన్వయం చేసుకుని పనిచేయాల న్నారు. మిషన్ భగీరథ ద్వారా డిమాండ్,సరఫరా లో పట్టణాలు, గ్రామాల్లో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. నల్లాల నుండి వచ్చే నీటిని వృథా కాకుండా, చర్యలు చేపట్టాలన్నారు.త్రాగు నీటి ట్యాంక్ లు బ్లీచింగ్ పౌడర్ ద్వారా క్లోరినేషన్ చేయాలని,త్రాగు నీటి సరఫరా పై గ్రామాల్లో నిర్వహించే రిజిష్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. మండల ప్రత్యేక, అధికారులు, గ్రామాల్లో, సందర్శించి,నల్లా కనెక్షన్స్, మిషన్ భగీరథ పైప్ లైన్, మరియు బోర్ల ను, పరిశీలించాలన్నారు. ఎండాకాలం లో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా, నిరంతరం,సమస్య ఉన్న చోట్లలో,ఎ.ఇ.లు, డి.ఇ. లు సందర్శించి సమస్య రాకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సోర్స్ నుండి గ్రామం లోని ఓ హెచ్.ఎస్.అర్ కు త్రాగు నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల,గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,ఎం.పి.డి. ఓ.లు, సమన్వయము చేసుకుంటూ వేసవి లో రెండు నెలల పాటు అప్రమత్తంగా అంటూ త్రాగు నీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలం లో మొక్కలు ఎండి పోకుండా వాటరింగ్ చేయాలని ఆదేశించారు జంతువులకు త్రాగు నీటి ని అందించాలి,ప్రతి రోజు,పల్లె ప్రకృతి, వనాలకు, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలు ఎండిపోకుండా, నీటిని అందించాలని, ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఎస్. మోహన్ రావు, డి.పి. ఓ వెంకటేశ్వర్లు ,డి.అర్.డి. ఓ నర్సింహులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన అవినీతి,అక్రమాలపై లోకాయుక్త కు ఫిర్యాదు

### - సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్ యాదవ్





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలపై తెలంగాణ లోకాయుక్త, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడిస్)కు ఫిర్యాదు చేశానని సోమవారం సామాజిక కార్యకర్త సంతోష్‌కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీపై ఒక దినపత్రికలో వచ్చిన "కాసులతో కొలువులు " అనే ఒక శీర్షిక ప్రచురితమైందని ఆయన తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీలోని కొంత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి గత రెండు సంవత్సరాల కిందట 22 మంది నుండి ఒక్కొక్కరితో రూ: లక్షలు తీసుకుని హరితహారం భాగంలో ఉద్యోగాలలో చేర్చుకున్నారని, వారి సేవలను ఉపయోగించుకొని ఇప్పుడు గడువు ముగిసిందని చెప్పి వారికి జీతభత్యాలు చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ అవినీతి కి కారణమైన అధికారులను, ప్రజా ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోని 22 మంది బాధిత కార్మికులకు న్యాయం చేయాలని లోకాయుక్త కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి, అక్రమాలకు కారణమైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఆయన పేర్కొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.... ఐపీఎస్ అధికారిగా పని చేస్తూ విఆర్ఎస్ తీసుకొని ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తే పార్లమెంట్లో కొట్లాడుతాడని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తాడని ఆయన అన్నారు. వనపర్తి నియోజకవర్గ ప్రజలు విద్యావంతులు కాబట్టి ఈ ప్రాంతం లో ఎవరు గెలిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయో ఆలోచించాలని ఆయన అన్నారు. గత ఐదేళ్లు ఎంపీగా ఉండి రాములు పార్లమెంటులో 6 ప్రశ్నలు మాత్రమే అడిగారని ఆయన విమర్శించారు. అలాంటి వ్యక్తి మరో పార్టీ నుంచి వాళ్ళ కుమారుడిని ఎంపీకి పోటీ చేయించి ఈ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రశ్నించారు. వలస జీవి, పైరవికారు అయినటువంటి మల్లు రవి గతంలో రెండుసార్లు ఎంపీగా పనిచేసి ఈ ప్రాంతంలో ఒక్క అభివృద్ధి పని అయిన చేశాడా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఢిల్లీలో పైరవిలు, నాయకులను ప్రలోభాలకు గురి చేయడమే మల్లు రవి పని అని ఆయన అన్నారు. ఈ సమావేశాలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన మునగాల రమేష్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన దొడగుంటపల్లి వెంకటయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు ఇదే గ్రామానికి చెందిన మోహరాన్ బేగం మృతి చెందిన తో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి 5000 రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు అదేవిధంగా మండల పరిధిలోని కర్ణమయ్యకుంట తండా చెందిన గురగల వెంకటమ్మ మరణించడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి 5000 పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో బుద్ధారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణమయ్య కుంట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఏం బాలు నాయక్ సాంబయ్య తాతలున్నారు.

## ఆరు బయట కోళ్లను కాల్చడం





**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెద్ద గుండ్ల తాండ సమీపంలో ఉన్న వెంకో పౌల్ట్రీ ఫామ్ యజమాన్యం నిర్లక్ష్యం తో చనిపోయిన కోళ్లను ఆరు బయట కాల్చడం వలన పెద్ద గుండ్ల తాండ గ్రామ ప్రజలు వాసనతో సతమతమవుతున్నారు గతంలో కూడా ఈగలు దోమల వలన పసిపిల్లలు కూడా ప్రాణాలకు కోల్పోవడం జరిగింది ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని సోమవారం స్థానిక ఎంపీపీ కి విషయం తెలపడంతో తాండవాసులతో కలిసి తహసిల్దార్ రాజు నాయక్ కు ఫిర్యాదు చేశారు పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యంపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ నాయక్ నరేష్ రాజశేఖర్ రష్యా శ్రీనివాస్ శంకర్ తిరుపతి గోరియా సూర్య తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా శ్రీ జమ్ములమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ జమ్ములమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది.సోమవారం శ్రీ జమ్ములమ్మ దేవత ఆలయంలో వేద పండితులు యజ్ఞ యాగాదులు ,పూర్ణహుతి పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట పూజలను వేద పండితులు శాస్త్రృక్తంగా జరిపించారు.ఆదివారం శ్రీ జమ్ములమ్మ దేవత విగ్రహ శోభయాత్ర మండల కేంద్ర పురవీధుల గుండా భజన కీర్తనల నడమ కొనసాగింది.ఆలయంలో మాజీ సర్పంచులు గోపాలమ్మ, మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ జమ్ములమ్మ దేవత ప్రతిష్ట జరిగింది.అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## మద్యం అమ్ముతున్న వారిపై కేసు నమోదు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ముగ్గురిపై బైండోవర్ కేసు నమోదు అమ్రాబాద్, ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన ముగ్గురిపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సతీష్ తెలిపారు. శవివారం ఆంద్ర సరిహద్దు గ్రామమైన పాతాళగంగ, దోమలపెంట గ్రామాల్లో నిర్వహించిన ఎక్సైజ్ దాడుల్లో అక్రమంగా మద్యం, గుడుంబా అమ్ముతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ సరిత ఆధ్వర్యంలో నిందితులు తిరుపతి రెడ్డి, రవి, నాగులు లకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్‌ను గెలిపించండి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ ను గెలిపించలి అని బీజేపీ పార్టీ మండల శ్రేణులు ప్రచారం ప్రారంభించారు, మంగళవారం శనాయి పల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ ఎంపీ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అజయ్ గౌడ్ మాట్లాడుతూ దేశ సమైక్యత కు,ఆర్థిక అభివృద్ధి కి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారు.దేశ రక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నారు.అందుకే మళ్ళీ దేశ ప్రధాని గా ఆయనే ఉండాలి అని అందుకు మన ఎంపీ నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థికి తప్పక ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేవల్లి మండల ఇన్చార్జి మాజీ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిత్తారి ప్రభాకర్ , జిల్లా అధికార ప్రతి నిధి మనీ వర్ధన్ సాగర్, మండల జనరల్ సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్,స్థానిక బూతు అధ్యక్షులు శివారెడ్డి,కరుణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లో ఆత్మీయ సమ్మేళనానికి బయలు దేరిన మండల నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులు జనం పల్లి అనిరుధ్ రెడ్డి పిలుపుమేరకు ఉమ్మడి జిల్లా స్థాయిలో నారాయణపేట నియోజకవర్గకేంద్రంలో నిర్వహిస్తున్న మహబూబ్నగర్ జిల్లా ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన ముఖ్యమంత్రి సభకు బయలుదేరారు.ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోమాల లింగం మాట్లాడుతూ ముదిరాజ్ లో హక్కుల సాధన కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య ముదిరాజ్ నాయకులు పుట్టి అంజయ్య కోట్ల రాజేష్ శివ రాములు తిరుపతయ్య నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి బంక మల్లేష్ శ్రీనివాస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ నియామకం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించేందుకు గాను మండల కాంగ్రెస్ సమన్వయ కమిటీ నియమించారు. ఈ కమిటీని ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి సోమవారం ప్రకటించారు. 1. సుధాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దామోదర్(చిన్న చింత కుంట)2. నరేందర్ రెడ్డి-లాల్ కోట బందర్ పల్లి.3. కథలప్ప- చిన్న వడ్డెమాన్.4. మహమూద్- పెద్ద వడ్డెమాన్.5. ఎస్. వెంకటేష్-అల్లీపూర్.6. సురేష్-గూడూరు.7. శేఖర్-మద్దూర్.8. బాల్ రాం నాయక్- 7 తండాలు.9. వి.శివకుమార్-ఎదులాపురం.10. సురేందర్ రెడ్డి-ఉంద్యాల. 11. రాఘవేందర్ రెడ్డి-నెల్లికొండి.12.విజయసారథిరెడ్డి-అమ్మాపూర్ 13. శ్రీనివాస్‌రెడ్డి-పల్లమర్రి.14.గంజి బాలరాజు-కురుమూర్తి. 15.వెంకటేష్ యాదవ్-సీతారాం పేట.16.టి. వెంకటేష్-దమగ్నపూర్. 17.మొగిలన్న-పర్ధిపూర్ గ్రామాలకు సమన్వయ కమిటీ సభ్యులను నియమించారు.

## బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర 52,000 సీజ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర వాహనాలంతానికి చేస్తున్న గా 52,000 రూపాయలు పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు ఎన్నికల నియమావళి బస్సులో పెట్టుకుని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర సోమవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ ఓల్డ్ బోయిన్పల్లి కాలనీకి చెందిన కే శివ రథం వనపర్తి నుండి హైదరాబాద్ కు రూపాయలను తీసుకొని వెళుచుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు 50 వేల రూపాయలు కన్నా ఎక్కువ రూపాయలు తీసుకుపోకూడదని ఒకవేళ అంతకన్నా ఎక్కువగా ఉంటే ఆధారాలతో తీసుకువెళ్లాలని ఎస్ఐ సూచించారు.

## చట్టాలు దుర్వినియోగం కాకూడదు : జిల్లా జడ్జి పాపి రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆనాటి ప్రజల స్థితి గతులు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టు కొని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఎంతో దూర దృష్టి తో రూపొందించిన రాజ్యాంగం లోని చట్టాలు దుర్వినియోగం కాకూడదని జిల్లా జడ్జి పాపిరెడ్డి అన్నారు. న్యాయ వాది పరిషత్ పాలమూరు విభాగం ఆధ్వర్యంలో సోమవారం లోక్ అదాలాత్ భవనం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో జిల్లా జడ్జి ముఖ్య అతిథి గా పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజం లోని అసమానతలు తగ్గినప్పుడే అంబేద్కర్ కు మనం ఇచ్చే నివాళి కి అర్థం ఉంటుందన్నారు. కేసులు ప్రతి కేసులు పెరగడంగాకుండా కేసులు తగ్గేలా ప్రజలను చైతన్యం చేసే బాధ్యత న్యాయ వాదులపై ఉందన్నారు. న్యాయ వాది జీ కార్తీక్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమం లో రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సంధ్యా రాణి,న్యాయ వాది పరిషత్ అధ్యక్షులు యోగేశ్వర్ యాదవ్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాంనాథ్ గౌడ్, పీపీ రఘుపతి న్యాయ వాది కృష్ణ ఇతర న్యాయ వాదులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట కేంద్రంలో మహిళ దారుణ హత్య



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలో పురుగుల లక్ష్మమ్మ (48)ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది.లక్ష్మమ్మ తన ఇంట్లో ఒంటరిగా ఉంటూ జీవనం సాగిస్తుంది.కొడుకు వృత్తి రీత్యా పోలీసు కానిస్టేబుల్ హైదరాబాద్లో ఉద్యోగం కోసం అక్కడే ఉంటున్నారు.లక్ష్మమ్మను హత్య ఎవరు చేశారు అనే విషయం తన కోడలు వరలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా కామ్రేడ్ ఆశీర్వాదం 24వ వర్ధంతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ సిపిఎం కమిటీ ఆధ్వర్యం లో అమరజీవి కామ్రేడ్ ఆశీర్వాదం 24వ వర్ధంతిని వనపర్తి కాశిం నగర్ రోడ్డులో ఆయన స్తూపానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు వి.నాగేశ్వర్, సి పుల్లయ్య, జి మదన్ , సిపిఎం పార్టీ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు వి నాగేశ్వర్‌లు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో పార్టీ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారని పట్టణంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి వారికి రాజకీయ విద్యను అందించి సిపిఎం పార్టీ కార్యకర్తలుగా తీర్చిదిద్దడం జరిగిందని ఆనాటి మొక్కలే నేడు వృక్షంగా తయారై పార్టీకి గట్టి నాయకులుగా, కార్యకర్తలుగా పని చేస్తున్నారని వారు కొనియాడారు. ఆశీర్వాదం వనపర్తిలో అడ్వకేట్‌గా ఉంటూనే పార్టీ డివిజన్ కమిటీ సభ్యులుగా ఎంతో సేవలు అందించారని అంకితభావంతో పనిచేశారని సామాజిక న్యాయం కోసం – మతోన్మాదానికి వ్యతిరేకంగా మతసామరస్యం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, దళితవాడ శాఖ కార్యదర్శి గంధం గట్టయ్య, సిపిఎం పార్టీ నాయకులు గుజ్జుల బాలస్వామి, సి పుల్లయ్య, నందిమల్ల రాములు, ఎం. మన్యం, డి. బాలరాజు, మద్దిలేటి, ఎల్లయ్య, డి. ఆంజనేయులు, బి. కురుమయ్య, గొర్ల భాస్కర్, కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయ కొబ్బరి కాయలు అధిక ధరలకు అమ్ముతున్నారు : కాకర్ల పహాడ్ గ్రామస్థులు సత్యం

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అమ్ముతున్న కొబ్బరి కాయలు 25రూపాయలకు అమ్మాల్సింది పోయి 30రూపాయలకు అమ్ముతున్నారు అని ఆ గ్రామస్థులు సత్యం ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్‌రెడ్డికివినతి పత్రాన్ని సమర్పించారు. ఆలయ కమిటీ నిబంధనలు పాటించని వేలం దారునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు కమిటీ సభ్యులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ప్రతి గ్రామానికి తాగునీరు

**- రిజర్వాయర్‌లో సరిపడా నీళ్లు ఉన్నాయి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి జి సందీప్ కుమార్ సుల్తానియా**



**వీపనగండ్ల. మేజర్‌న్యూస్:** ప్రతిగ్రామానికి వేసవిలో తాగునీటిని అందించేందుకు అధికారులు ప్రణాళికతో పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం వీపనగండ్ల సమీపంలోని గోపల్‌దిన్నె రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్‌లో ఆగస్టు నేల వరకు తాగు నీటిని అందించేందుకు సరిపడా నీళ్లు ఉన్నాయన్నారు. జిల్లాలో ఒక గ్రామానికి నీటి సరఫరాలో ఇబ్బంది ఉంటే సంబంధిత అధికారులు నీళ్లు సరఫరా చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారాని ఆయన వివరించారు. వర్షాభావ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మిషన్‌భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగుటిని అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్. సిఈ చిన్నారెడ్డి. ఎస్‌ఈ వెంకట్రామారెడ్డి. ఈఈ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావాలి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి యస్. పుష్పమ్మ**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి యస్. పుష్పమ్మ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కోసిన వెంటనే నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించకుండా, మట్టి పెడ్డలు, తాలు, తేమ శాతం 17 కు మించకుండా ఆరబెట్టుకొని తీసుకొని వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా %ూ% - గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2203/- సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు 2183/- రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైతులు కచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆమె కోరారు.

## పార్టీకి రాజీనామా చేసి వెనక్కి తీసుకున్న బీజేపీ నేతలు





**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేటకు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు రథంగ్ పాండు రెడ్డి ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన విషయం విదితమే. కాగ ఆయన తాజాగా తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నట్లు చెప్పారు. ఈయన తో పాటు రాజీనామా చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిమూద్ అలీ వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. సోమవారం డీకే అరుణతోపాటు కార్యక్రమాల్లో వీరు పాల్గొన్నారు.

## సీఎంఆర్ పై రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** సోమవారం జిల్లా కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ సీతారామారావు (రెవెన్యూ) ఛాంబర్ లో సిఎంఆర్( కస్టమ్ మిల్డ్ రైస్) బియ్యం సప్లైపై రైస్ మిల్లర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 -24 ఖరీఫ్ కు సంబంధించి ప్రభుత్వానికి అప్పజెప్పాల్సిన సిఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు తక్షణమే అప్పజెప్పాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఆర్ ఎఫ్సిఐ కి అప్పజెప్పాల్సిన 47 వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు నిర్ణీత గడువులోగా అందించకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గడువులోగా సిఎంఆర్ బియ్యాన్ని అప్పుచెప్పని మిల్లర్ లపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, జిల్లా మేనేజర్ బాలరాజు మరియు జిల్లాలోని మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఈ నెల22 వ తేదీ నుండి 24వ తెదీవరకు జరిగే సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డి. ఎఫ్. ఓ రోహిత్ గోపిడి, ఇతర జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ జాతర ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సారి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అందుకు తగ్గట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ నుండి 22 వతేదీ నుంచి 24వ తేదీ వరకు 3 రోజుల పాటు భక్తులను అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఫరహాబాద్ నుండి లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. అడవిలోకి ప్లాస్టిక్ వస్తువులు అనుమతించరాదన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రమాద వశాత్తు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అటవీ శాఖ సిబ్బందితో కలిసి పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో నడిచే భక్తులకు ఏలాంటి ఆసౌకర్యం లేకుండా మధ్య మధ్యలో సోలార్ లైట్లును ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్సులు నాగర్ కర్నూల్, కల్వకుర్తి మరియు అచ్చంపేట డిపోల నుండి భక్తుల సౌకర్యార్థం విరివిగా బస్సులను ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శాఖ తరపున పలు చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సిబ్బందీని, అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. కింద గుండం దగ్గర వైద్య సిబ్బంది అన్ని రకాల సదుపాయాలతో సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడైనా అనుకోకుండా ఘటనలు జరుగుతే అప్పటికప్పుడే తరలించేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వేసవి కాలంలో కావున భక్తులకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్. డబ్ల్యూ ఎస్. అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున త్రాగునీటి సరఫరాకు కొదవ లేకుండా ట్రాక్టర్లతో పాటు వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, అటవీ పోలీస్ అధికారులు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌలిక వసతులు, మరమ్మత్తు పనులు నాణ్యతతో చేయాలి : కలెక్టర్ జి.రవినాయక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తు పనులు నాణ్యతతో పనులు,పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్‌ఛాంబర్‌లో పంచాయతీరాజ్, హౌసింగ్,, ఎం.ఇ.ఓ.లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో వివిధ పనులు, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మతులు, నిరూప యోగకంగా, ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడానికి, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి తలుపులు,విద్యుత్ సౌకర్యం, ఇతర మరుమత్తులు, మౌలిక వసతుల కొరకు పనులు గ్రౌండింగ్ జూన్ 10 లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి.ఒ. నర్సిములు,జిల్లా విద్యాశాఖ అధికారి,రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం : ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి



**పానగల్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తూర్పుకు ఎట్టుకుపోయిన లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. పానగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి తో కలిసి హాజరైన జూపల్లి కృష్ణారావు పార్టీ కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి సమావేశంలో మాట్లాడారు. 10 సంవత్సరాలు దేశ ప్రజలు నరేంద్ర మోడీకి ప్రధానిగా అవకాశం కల్పించినప్పటికీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం తప్ప దేశ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని విమర్శించారు, త్యాగాల కుటుంబం నుంచి పుట్టిన యువ నేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ఓటర్లు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు ఓటు వేయాలడి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జూపల్లి పిలుపునిచ్చారు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న నాయకుడు డాక్టర్ మల్లు రవి అని జూపల్లి గుర్తు చేశారు, అంతకుముందు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి పార్టీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ హైమావతి, నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిమ్మాజీపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సోమవారం అసంపూర్తిగా మిగిలిపోయిన బీటి రోడ్డు పనులను నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని మలుపు నుండి భగీరథ నీటి ట్యాంక్ వరకు గతంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ఐదు కోట్లు మంజూరు చేయించి రోడ్డు విస్తరణ డివైడర్ పనులు ప్రారంభించారు. కంకర పరిచి వదిలేయడంతో ఎగిసిపడుతున్న కంకర రాళ్లతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని దుమ్ము ధూళితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పనులకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ పల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పకిరయ్య గౌడ్ కుమారుని జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి కార్య కర్తలతో మాట్లాడుతూ డాక్టర్ మల్లురవి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్ దానం బాలరాజ్ మాధవులు ఉస్మాన్ రఊపు లక్ష్మీనారాయణ దేవస్వామి నాగ సాయిలు భాస్కర్ గౌడ్ సహదేవ్ వరుణ్ కుమార్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్

**గద్వాల జిల్లా :** ఉండవెల్లి, కేటిదొడ్డి, అలంపూర్, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల

**నారాయణపేట జిల్లా :** నారాయణపేట ప్రతినిధి, రూరల్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757